RNI NO : TEL TEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com



**విలేకరులు కావలెను**

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.



చీఫ్ ఎడిటర్: పంబిల్ల రవీందర్ (9030653934)

ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 26 పేజీలు - 5 వెల - 02/- శుక్రవారం 20 డిసెంబర్ 2024




## ఫార్ములా-ఈ కార్ రేసింగ్‌పై ఏసీబీ కేసు

● ఏ-1గా కేటీఆర్

**అక్షర వేదం/హైదరాబాద్,డిసెంబర్ 19:** ఫార్ములా–ఈ కార్ రేసింగ్‌పై ఏసీబీ కేసు నమోదు చేసింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఏ1గా, ఐఏఎస్ ఆఫీసర్ అరవింద్ కుమార్‌ను ఏ2గా పేర్కొంటూ ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఓ ప్రయివేటు కంపెనీ సీఈవో బీఎల్ఎన్ రెడ్డిని కూడా నిందితుల జాబితాలో చేర్చారు ఏసీబీ అధికారులు. కేటీఆర్‌పై విచారణ జరిపేందుకు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఇటీవల అనుమతించిన సంగతి తెలిసిందే. గవర్నర్ అనుమతితో చర్యలకు కాంగ్రెస్ సర్కార్ ఉపక్రమించింది.

## మార్చి 21 నుంచి పదో తరగతి పరీక్షలు

2లో

## ఔటర్ రింగ్‌రోడ్డు టెండర్లపై సిట్ విచారణ

● అవినీతి అక్రమాలను వెలికి తీస్తామని వెల్లడి

● అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి ప్రకటన



**అక్షర వేదం/హైదరాబాద్,డిసెంబర్ 19:** ఔటర్ రింగు రోడ్డు టెండర్లపై విచారణకు ఆదేశిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. ఓఆర్ఆర్ పై విచారణ జరిపేందుకు సిట్ ఏర్పాటు చేస్తామని సీఎం అన్నారు. సభ్యుల ఆమోదంతో విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. ఓఆర్ఆర్ టెండర్ల లీజుపై విచారణకు సిట్ ఏర్పాటు చేస్తామని, త్వరలోనే విధివిధానాలు ప్రకటిస్తామని అన్నారు. ఓఆర్ఆర్ పై జరపాలని హరీష్ రావు కోరడం అభినందనీయమని అన్నారు. ఓఆర్ఆర్ టెండర్లను ఎన్నికలకు హడావిడిగా, అప్పణంగా తక్కువ కట్టబెట్టారని విమర్శించారు. రూల్స్ లేకుండా హడావిడిగా అప్పనంగా ఎవరికో కట్టబెట్టారని, దేశం విడిచి పారిపోవాలనే ఓఆర్ఆర్ టెండర్లను అమ్ముకున్నారని బీఆర్ఎస్ నేతలపై సీఎం తీవ్ర స్థాయిలో

వివరాలు 2లో

## స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే : కేటీఆర్

**అక్షర వేదం/హైదరాబాద్,డిసెంబర్ 19:** స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పురపాలక, జీహెచ్ఎంసీ, పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లుల్లో ఈ అంశం లేదని చెప్పారు. మూడు బిల్లులకు బీఆర్ఎస్ తరఫున సవరణలు ప్రతిపాది స్తున్నామని తెలిపారు. తమ సవరణలను ఖచ్చితంగా పరిగణనలోకి తీసుకోవాలన్నారు. అసరమైతే సభలో డివిజన్‌కు కూడా పట్టుబడుతామని స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. నవంబర్‌లోగా కులగణన పూర్తి చేస్తామని అధికారపార్టీ చెప్పిందన్నారు. కులగణనపై తేల్చకుండా చట్ట



సవరణకు అసెంబ్లీలో ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 50 శాతానికిపైగా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు దక్కకుండా చేస్తున్నారని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్లు ప్రస్తావించకపోవడం బీసీలను మోసం చేయడమేనని ఆరోపించారు.




## రాహుల్‌గాంధీపై కేసుకు నమోదు చేయనున్న బీజేపీ

**అక్షర వేదం/న్యూఢిల్లీ,డిసెంబర్ 19:** పార్లమెంట్‌లో బీజేపీ, ఇండియా కూటమి నేతల మధ్య తోపులాట జరిగిన విషయం తెలిసిందే. ఆ ఘటనలో ఇద్దరు బీజేపీ ఎంపీలు గాయపడ్డారు. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీపై కేసు నమోదు చేయాలని బీజేపీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఇవాళ ఇండియా కూటమి పార్లమెంట్ ఆవరణలో ప్రొటెస్ట్ నిర్వహించింది. ఆ సందర్భంలో రెండు వర్గాల మధ్య ఘర్షణాత్మక సంఘటనలు జరిగాయి. బీజేపీ ఎంపీలు ప్రతాప్ సారంగి, ముకేశ్ రాజ్‌పుత్ గాయపడ్డారు. మరో వైపు గాయపడ్డ బీజేపీ ఎంపీలు ప్రతాప్ సారంగి, ముకేశ్ రాజ్‌పుత్‌లతో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడారు. వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆర్ఎంఎల్ ఆస్పత్రిలో ఆ ఇద్దరూ చికిత్స పొందుతున్నారు. పార్లమెంట్‌లో వార్ సీన్ క్రియేట్ అయ్యింది. ఇండియా కూటమి, బీజేపీ ఎంపీల మధ్య తోపులాట జరిగింది. రాహుల్ గాంధీ

వివరాలు 2లో

## బిఆర్ఎస్ అప్పులకు వడ్డీలు కట్టలేక చస్తున్నాం



● తాము చేసిన అప్పుల్లో వడ్డీలకే ఎక్కువ చెల్లింపులు ● ఆర్థికస్థితిపై స్వల్పకాలిక చర్చలో డిప్యూటి సిఎం భట్టి ● అప్పులపై సభను తప్పుదోవ పట్టిస్తున్నారన్న హరీష్

**అక్షర వేదం/హైదరాబాద్,డిసెంబర్ 19:** తెలంగాణ అసెంబ్లీలో అప్పులు, వాటి చెల్లింపులపై స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ చర్చలో భాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ..తాము అధికారంలోకి వచ్చినప్పుడు ఆర్థిక పరిస్థితిపై శ్వేత పత్రం విడుదల చేశామని తెలిపారు. మొత్తం అప్పు 6 లక్షల 71 వేల కోట్లు ఉంది.. చేసిన అప్పులు సరిగా చెప్పలేదు.. సభను తప్పుదోవ పట్టించారని ప్రతిపక్షం తప్పు పట్టిందని అన్నారు. అంతేగాకుండా తాము చేసిన అప్పులకన్నా, వడ్డీలు కట్టడానికే ఎక్కువ మొత్తం వెచ్చించాల్సి వస్తోందని అన్నారు. ఏడాదిలో మీరు అప్పులు చేశారంటూ సభ్యులు ప్రశ్నించారు.. అప్పులపై హరీష్‌రావు అనేక ఆరోపణలు చేశారన్నారు. తాను చెప్పే వివరాలు తప్పని ఆర్బీఐ పేరుతో కొన్ని పత్రాలు చూపిస్తున్నారు.. ఉన్నవి లేనట్టు.. లేనివి ఉన్నట్లు చెప్పడం హరీష్ రావుకు వెన్నతో పెట్టిన విద్య అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు పెండింగ్ బిల్లులే రూ.40వేల 150 కోట్లు పెట్టారు.. అప్పులు, పెండింగ్ బిల్లులు కలిపితే రూ.7లక్షల 19వేల కోట్లు అని భట్టి విక్రమార్క తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక లక్ష కోట్లు అప్పు చేశామని.. తాము ఏం చేయలేదని ఆరోపిస్తున్నారని డిప్యూటీ సీఎం అన్నారు. ఏడాదిలో తాము చేసిన అప్పుల వివరాలను సభ దృష్టికి తీసుకొస్తున్నాం.. రూ.52 వేల 118 కోట్లు అప్పు చేశాం.. రూ. 26 వేల కోట్లు వడ్డీ చెల్లించామని తెలిపారు. రూ. 8855 కోట్లు అదనంగా

వివరాలు 2లో

## క్యాబినెట్ నుంచి అమిత్ షాను తొలగించాలి

● మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్



**అక్షర వేదం/హైదరాబాద్,డిసెంబర్ 19:** కేంద్ర క్యాబినెట్ నుంచి అమిత్ షాను తొలగించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. అంబేడ్కర్‌పై చేసిన వ్యాఖ్యలకు ఆయనపై ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు చేయాలన్నారు. రాజ్యాంగ నిర్మాతను భాజపా అవమానిస్తే భారాస ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్నించారు. అంబేడ్కర్‌పై భాజపా వైఖరిని కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ చెప్పాలని డిమాండ్ చేశారు. అదానీ వ్యవహారంలో భారాస వైఖరి ఏంటని ప్రశ్నించారు. అంతకుముందు అసెంబ్లీ ప్రాంగణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహించారు. టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. అమిత్ షా క్షమాపణలు చెప్పాలని నేతలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా

వివరాలు 2లో

## నటుడు మోహన్‌బాబుకు షాక్

● ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరణ







## అనారోగ్యంతో బలగం మొగిలయ్య మృతి

# అనారోగ్యంతో బలగం మొగిలయ్య మృతి



అక్షర వేదం/వరంగల్:డిసెంబర్ 19: బలగం సినిమాలో క్లైమాక్స్ లో ఆయన పాడిన పాట కోట్లాది మందిని ఏడిపించిన బలగం మొగిలయ్య ఇకలేరు.కొన్ని రోజులుగా కిడ్నీలు ఫేయిల్యూరై.. తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన వరంగల్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. ఈ క్రమంలో ఆరోగ్య పరిస్థితి విషమించ డంతో గురువారం తెల్లవా రు,జామున మరణించారు. ఆయన వయస్సు 67 సంవత్సరాలు.మొగిలయ్య వైద్య ఖర్చుల నిమిత్తం బలగం డైరక్టర్ వేణు, చిత్ర యూనిట్ తో పాటు ప్రభుత్వం కూడా ఆర్థిక సాయం అందించింది.తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో విడుద లైన బలగం సంచలన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ సినిమాలోని క్లైమాక్స్ పాటను లో భావోద్వేగ భరి తమైన పాటను ఆలపించి ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నారు. ఈ పాటతో రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు. కొన్నాళ్లుగా మొగిలయ్య కిడ్నీ సంబంధిత వ్యాధితో పాటు హార్ట్ ప్రాబ్లంతో బాధప డుతున్నారు.ఆయనకు తెలంగాణ ప్రభుత్వం చికిత్స అందిం చింది. హైదరాబాద్ తరలించి మెరుగైన వైద్య సదుపాయాలను కల్పించారు. ఆ తర్వాత బలగం డైరెక్టర్ వేణుతోపాటు,మెగాస్టార్ చిరంజీవి సైతం ఆయనకు ఆర్థిక సాయం చేశారు.

# రాహుల్‌గాంధీపై కేసుకు నమోదు చేయనున్న బీజేపీ

(మొదటి పేజీ తరువాయి)

నెట్టేస్తే, ఇద్దరు బీజేపీ ఎంపీలు గాయపడ్డారు. ప్రస్తుతం ప్రతాప్ సారంగీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అంబేద్కర్ అంశంపై ఇవాళ పార్లమెంట్ ఆవరణలో ఇరు వర్గాలు నిరసన చేపట్టాయి. ఆ సమయంలో ఈ ఘటన జరిగింది. **రాహుల్ గాంధీ తోసేస్తే.. గాయపడ్డ బీజేపీ ఎంపీలు**పార్లమెంట్‌లో గందరగోళం నెలకొన్నది. అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ.. గురువారం పార్లమెంట్ ఆవరణలో కాంగ్రెస్ ఎంపీలు నిరసన చేపట్టారు. అయితే కాంగ్రెస్ పార్టీని వ్యతిరేకిస్తూ.. బీజేపీ ఎంపీలు ఆందోళన చేపట్టారు. పార్లమెంట్‌లోని మకర ద్వారం వద్ద .. ఇండియా కూటమి, బీజేపీ ఎంపీలు ఎదురుపడ్డారు. దీంతో అక్కడ తోపులాట జరిగింది. ఆ ఘర్షణలో బీజేపీ ఎంపీలు ప్రతాప్ సారంగి, ముకేశ్ రాజ్‌పుత్ గాయపడ్డారు.

# మార్చి 21 నుంచి పదో తరగతి పరీక్షలు

అక్షర వేదం/హైదరాబాద్,డిసెంబర్ 19: తెలంగాణ పదో తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించి కీలక ప్రకటన వెలువడింది. 2025, మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలను నిర్వహించనున్నట్లు ఎస్సెస్సీ బోర్డు ప్రకటించింది. పదో తరగతి పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరగనున్నాయి. ఇక ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్ పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించనున్నారు. **పది పరీక్షల టైం టేబుల్ ఇదే..**మార్చి 21(శుక్రవారం) ఫస్ట్ లాంగ్వేజ్, మార్చి 22(శనివారం) సెకండ్ లాంగ్వేజ్, మార్చి 24(సోమవారం) థర్డ్ లాంగ్వేజ్(ఇంగ్లీష్), మార్చి 26(బుధవారం) గణితం, మార్చి 28(శుక్రవారం) సైన్స్(ఫిజికల్ సైన్స్), మార్చి 29(శనివారం) సైన్స్(బయోలాజికల్ సైన్స్), ఏప్రిల్ 2(బుధవారం) సోషల్ స్టడీస్, ఏప్రిల్ 3(గురువారం) ఓఎస్ఎస్సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్ -1, ఏప్రిల్ 4(శుక్రవారం) ఓఎస్ఎస్సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్ -2

# క్యాబినెట్ నుంచి అమిత్ షాను తొలగించాలి

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి పొన్నం మాట్లాడుతూ కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై అట్రాసిటీ కేసు బుక్ చేయాలని అన్నారు. అంబేద్కర్‌పై బీజేపీ స్టాండ్ ఎంటో అమిత్ షా బయట పెట్టారని చెప్పారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. అమిత్ షా వ్యాఖ్యలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించాలన్నారు. స్వాతంత్య ఉద్యమంలో బీజేపీ పాత్రనే లేదని స్పష్టం చేశారు. స్వాతంత్య పోరాటం చేస్తుంటే బీజేపీ నేతలు బ్రిటిష్ వారికి తాబేదార్లుగా పని చేశారని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు.అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నానని అన్నారు. అమిత్ షా వ్యాఖ్యలు దేశ ప్రజల గుండెలను గాయపరిచిందని చెప్పారు.



# ఔటర్ రింగ్‌రోడ్డు టెండర్లపై సిట్ విచారణ

(మొదటి పేజీ తరువాయి)

విరుచుకుపడ్డారు. ఎన్నికల ముందు చేసిన ఆరోపణలకు అనుగుణంగా ఓఆర్ఆర్ టెండర్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిట్ విచారణకు ఆదేశించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు కోరిక మేరకు విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జైకా నుంచి నిధులు తెచ్చి ఓఆర్ఆర్ నిర్మించారు. దాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పన్నంగా టెండర్‌కు అప్పగించిందని ధ్వజమెత్తారు. ఎయిర్‌పోర్టు, ఓఆర్ఆర్, ఐటీ కంపెనీలను తీసుకొచ్చి హైదరాబాద్‌ను విశ్వనగరంగా చేసింది కాంగ్రెస్ అన్నారు. క్రెడిట్ అంతా కాంగ్రెస్‌కే దక్కుతుందని తెలిపారు. అంతేకాకుండా ప్రజల అవసరాలు తీర్చాలని కృష్ణ, గోదావరి నీళ్లు తేవడానికి పీజేఆర్ ఉద్యమాలు చేశారని గుర్తుచేశారు. హైదరాబాద్‌కు మెట్రో రైలు తీసుకొచ్చింది కూడా కాంగ్రెస్సే అని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ అంతర్జాతీయ నగరంగా మారడానికి కాంగ్రెస్ కారణమని వివరించారు. వేల కోట్ల ఓఆర్ఆర్ ఆస్తిని అప్పన్నంగా అమ్ముకున్నారని బీఆర్ఎస్‌పై రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. ప్రజలు ఓడించబోతున్నారని తెలిసి.. అమ్మేసుకున్నారని ఆరోపించారు. దేశం విడిచిపెట్టి పోవాలనే ఉద్దేశంతోనే ఓఆర్ఆర్ ఆస్తులను గత ప్రభుత్వాధినేతలు అమ్మేసుకున్నారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. హరీశ్‌రావు విచారణ కోరారు.. ఆయన కోరిక మేరకు సిట్ విచారణకు ఆదేశిస్తున్నట్లు రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. విధివిధానాలు కేబినెట్‌లో చర్చించి విచారణ చేయిస్తామన్నారు. ఆర్ఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి సిట్ విచారణకు ఆదేశించడంపై హరీశ్‌రావు స్పందించారు. ఓఆర్ఆర్ టెండర్‌పై తాను విచారణ కోరలేదన్నారు. అయినా కూడా విచారణను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ముందు టెండర్ రద్దు చేసి విచారణకు ఆదేశించాలని కోరారు.

# బిఆర్ఎస్ అప్పులకు వడ్డీలు కట్టలేక చస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

ఆదాయం నుండి వచ్చింది కట్టామని డిప్యూటీ సీఎం తెలిపారు. దుబారా ఎవరు ఖర్చు చేయలేదు.. 1 లక్ష 18 వేల 364 కోట్లు అప్పులకు చెల్లించాం.. తెచ్చిన అప్పుల కంటే? కట్టిన చెల్లింపులే ఎక్కువ అని అన్నారు. రూ. 40 వేల కోట్లు పెండింగ్ బిల్లులు పెడితే.. రూ. 12 వేల కోట్ల బిల్లులు క్లియర్ చేశామని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. పదేళ్ల భోజనం సప్లై చేసే కాంట్రాక్టర్లకు కూడా బిల్లులు ఇవ్వలేదు.. దీంతో పిల్లలకి ముక్కిపోయిన బియ్యం సరఫరా చేస్తున్నారన్నారు. బిడ్డల భవిష్యత్తు రాష్ట్ర భవిష్యత్తు అని భావించే తాము.. మెస్ ఛార్జీలను పెంచామని, కాస్మోటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. ఇది తమ కమిట్‌మెంట్ అని భట్టి విక్రమార్క అన్నారు. ఆర్బీఐ రిపోర్ట్ అంటూ హరీష్ చెప్తున్నారు.. 2024లో 3లక్షల 88 వేల కోట్లు హరీష్ పెట్టిన బడ్జెట్ వివరాలే ఆర్బీఐ పేరుతో చెప్తున్నారన్నారు. బడ్జెట్‌లో పెట్టిన అంశాలే ఆర్బీఐ చెప్తుంది.. ఆర్బీఐ కొత్తగా ఆడిట్ చేయదని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్ర బడ్జెట్ వివరాలతోనే ఆర్బీఐ వివరాలు చెప్తుంది.. హరీష్ రావు చెప్తున్న వివరాలు..ఆయన పెట్టిన బడ్జెట్ పత్రాల లోనివేనని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అయితే భట్టి ఆరోపణలపై మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తొలి సంవత్సరమే రూ. 1.25 లక్షల కోట్ల అప్పు చేసిందని భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. తాను చెప్పింది తప్పని నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని సవాల్ విసిరారు. ‘భూములు కుదువపెట్టి అప్పులు తీసుకునేందుకు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. రూ.75 కోట్లకు ఎకరం చొప్పున టీజీఐఐసీ భూములు అమ్మే ప్రయత్నం చేస్తున్నారు. భారాస ప్రభుత్వం కూడా మెస్ ఛార్జీలు పెంచింది. వ్యవసాయ యంత్ర పరికరాలకు రాయితీ నిధులు ఇచ్చాం. ఈ ప్రభుత్వం తొలి ఏడాదే రూ. 1.25 లక్షల కోట్ల అప్పు చేసింది. ఈ లెక్కన అప్పులు చేస్తే ఐదేళ్లలోనే గత ప్రభుత్వ అప్పును మించిపోతారు. మేం పదేళ్లలో రూ. 7లక్షల కోట్లు అప్పు చేస్తే.. వీళ్ల అప్పు ఐదేళ్లలోనే రూ. 7 లక్షల కోట్లు దాటిపోతుంది. రెవెన్యూ రాబడి, రెవెన్యూ వ్యయం పరంగా చూస్తే.. మేం కూడా మిగులు బడ్జెట్ రాష్ట్రాన్నే అప్పగించాం. రూ. 2.93 లక్షల కోట్ల బడ్జెట్‌తో రాష్ట్రాన్ని కాంగ్రెస్‌కు అప్పగించాం. రాష్ట్ర సొంత ఆదాయం రూ. 35 వేల కోట్ల నుంచి రూ. 1.50 లక్షల కోట్లకు పెంచాం. కరోనా వల్ల, కేంద్ర ప్రభుత్వ వైఖరి కారణంగా రాష్ట్రానికి ఆదాయం తగ్గింది. ఆదాయం తగ్గడం వల్ల రాష్ట్రంపై కొంత అప్పుల భారం పడిందని హరీశ్‌రావు వివరించారు.

# బ్రాహ్మణ వెల్లంల భూసేకరణకు రూ.37 కోట్లు

- క్రమపద్ధతిలో ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం
- సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ వెల్లడి
- హరీష్ తీరుపై మండిపడ్డ కోమటిరెడ్డి





అక్షర వేదం/హైదరాబాద్,డిసెంబర్ 19: బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు భూసేకరణకు రూ. 37 కోట్లు విడుదల చేశామని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఈ వారంలో మరో రూ. 22 కోట్లు విడుదల చేస్తామన్నారు. శాసనసభలో మాట్లాడుతూ..అన్ని ప్రాజెక్టులను పద్ధతి ప్రకారం పూర్తి చేస్తున్నట్లు ఉత్తమ్ చెప్పారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయన్నారు. రెండేళ్లలో దీన్ని పూర్తి చేస్తామని తెలిపారు. కాస్ట్ బెనిఫిట్ రేషియో చూసుకుని సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని చెప్పారు. స్టేషన్ ఘన్‌పూర్ కాల్వకు రూ. 120 కోట్లు మంజూరు చేశామని.. త్వరలో టెండర్లు పిలుస్తామని ఉత్తమ్ పేర్కొన్నారు. మరోవైపు భారాస సభ్యులు సభాహక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చారు. సభ ఆమోదం పొందని భూ భారతి బిల్లును చట్టంగా ఎలా ప్రకటిస్తారని ప్రశ్నించారు. సభ్యుల హక్కులకు భంగం కలిగించేలా వ్యవహరించారంటూ నోటీసులు ఇచ్చారు. శాసనసభ్యుల హక్కులను పరిరక్షించాలని సభాపతిని కోరారు. ఈ క్రమంలో శాసనసభలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి , భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు మధ్య వాడీవేడి సంభాషణ జరిగింది. తొలుత మంత్రి మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో నీటి సమస్యపై చెప్పారు. ఓ వైపు ఫ్లోరైడ్, మరోవైపు మూసీ మురుగునీటితో ప్రజలు దుర్భర పరిస్థితిని ఎదుర్కొంటున్నారన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో 70శాతం పూర్తిచేసిన ప్రాజెక్టును భారాస ప్రభుత్వం పక్కన పెట్టిందని ఆరోపించారు. పదేళ్లలో రూ. 7లక్షల కోట్ల అప్పు చేసినా దీన్ని పూర్తిచేయలేదన్నారు. తమ ప్రభుత్వం గంధమల్ల రిజర్వాయర్ పనులు పూర్తిచేస్తుందని తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 40లక్షల మంది జీవితాలను కాపాడాలని జలవనరులశాఖ మంత్రి ఉత్తమ్‌ను కోమటిరెడ్డి కోరారు. సీఎం, మంత్రులు అందరూ తమ జిల్లాకు అండగా నిలబడాలన్నారు. భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడుతూ సభలో ఒక మంత్రి లేచి మరో మంత్రిని ప్రశ్నించే పరిస్థితి ఉండకూడదన్నారు. ఇలా ప్రశ్నలు అడిగేందుకు అవకాశమిస్తే ప్రశ్నోత్తరాలకు అర్థమే మారిపోతుందని.. లేని సంస్కృతిని తీసుకురావద్దని స్పీకర్‌ను కోరారు. ‘ఉమ్మడి రాష్ట్రాన్ని ఎక్కువకాలం పాలించింది కాంగ్రెస్ పార్టీ. మా ప్రభుత్వ హయాంలో ఎస్సారెస్పీ స్టేజ్-2 పనులు పూర్తిచేసి కాళేశ్వరం జలాలను ఉమ్మడి నల్గొండ జిల్లాలో సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ ప్రజలకు అందించాం. దీనిపై చర్చ పెట్టండి.. ఎవరేం చేశారో చర్చిద్దాం. మంత్రులు లేచి రాజకీయ ప్రసంగాలు చేస్తే మేం కలగజేసుకోవాల్సి ఉంటుంది. గతంలో కోమటిరెడ్డి మంత్రిగా ఉన్నారు. ఆయన హయాంలోనే మూసీ ఈవిధంగా తయారైంది‘ అని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. అనంతరం కోమటిరెడ్డి మాట్లాడుతూ ఘాటుగా స్పందించారు. హరీశ్‌రావు భారాసకు డిప్యూటీ లీడరా ఎమ్మెల్యేనా?ఏ హోదాతో మాట్లాడుతున్నారు? ఆయనకు ప్రశ్నించే హక్కు లేదు. ప్రతిపక్ష నేత ఏడాదిగా సభకు రాకపోవడం.. తెలంగాణ ప్రజలను అవమానపరచడమే. నల్గొండ ప్రజల కడుపులో ఆవేదన ఎలా ఉంటుందో చెప్పాను. డబ్బున్న వాళ్లు హైదరాబాద్ వచ్చారు. లేని వాళ్లు అక్కడ ఇబ్బందులు పడుతున్నారు. భారాస నేతలకు కనికరం లేదు. ఎస్ఎల్‌బీసీ సొరంగం 70 శాతం పూర్తిచేశాం. నీటిపారుదలశాఖ మంత్రిగా ఉన్న సమయంలో హరీశ్‌రావు ఒక్కసారీ సొరంగం వద్దకు రాలేదు. ఆయనకు నల్గొండ గురించి, నా గురించి మాట్లాడే హక్కు లేదు‘ అని అన్నారు.

# మాజీ సిఎస్ సోమేశ్‌పై కాళేశ్వరం కమిషన్ సీరియస్

- పిలిచిన వెంటనే రాకపోవడంపై ఛైర్మన్ ఆగ్రహం
- కాళేశ్వరంపై సోమేశ్, స్మితలకు ప్రశ్నల వర్షం
- ఆనాటి విషయాలు జ్ఞాపకం లేదంటూ దాటవేత



అక్షర వేదం/హైదరాబాద్,డిసెంబర్ 19:మాజీ సీఎస్ సోమేష్ కుమార్‌పై కాళేశ్వరం కమిషన్ సీరియస్ అయ్యింది. పిలిచిన వెంటనే విచారణ హాల్లోకి రాకపోవడంపై కమిషన్ చైర్మన్ ఘోష్ అసహనం వ్యక్తం చేశారు. తరువాత బ్యారేజ్‌లకు సంబంధించి అనుమతుల విషయంలో ప్రశ్నలు సంధించారు. కాళేశ్వరం కమిషన్ విచారణ రెండో రోజు కొనసాగింది. గురువారం రిటైర్డ్ ఐఏఎస్, మాజీ సీఎస్ సోమేష్ కుమార్, గత సీఎంవోలో కీలకంగా పనిచేసిన స్మిత సబర్వాల్ కమిషన్ ముందు విచారణకు వచ్చారు. ఓపెన్ కోర్టులో సోమేష్ కుమార్, స్మిత సబర్వాల్‌ను కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ ప్రశ్నించారు. ఈ ప్రాజెక్ట్‌తో సంబంధం ఉన్న అధికారులు అందరికీ కూడా నోటీసులు ఇచ్చి అఫిడవిట్ తీసుకున్న కమిషన్ చైర్మన్.... ఇప్పుడు వారిని క్రాస్ ఎగ్జామిన్ చేసారు. అయితే మూడు బ్యారేజీల విషయంలో సీఎస్, ఇరిగేషన్ సెక్రెటరీగా ఉన్నప్పుడు ఏమైనా డీల్ చేశారా అని కమిషన్ ప్రశ్నించగా.. ఇరిగేషన్ సెక్రెటరీగా కొద్ది కాలమే ఉన్నానని.. చీఫ్ సెక్రెటరీగా ఉన్నప్పుడు కేబినెట్ నిర్ణయాల మేరకు ముందుకు వెళ్లానని సోమేష్ కుమార్ చెప్పారు. సీఎస్‌గా ఉండి ఏ నిర్ణయమైనా కేబినెట్ అనుమతి ప్రకారమే తీసుకుంటాను అనడం కరెక్టా అని.. నిబంధనలకు వ్యతిరేకంగా మూడు బ్యారేజీల నిర్మాణాలు జరిగినట్లు ఏమైనా నోట్స్ గుర్తించారా అని కమిషన్ ప్రశ్నించింది. అయితే కమిషన్ అడిగేటువంటి ప్రశ్నలకు మాజీ సీఎస్ సూటిగా సమాధానం చెప్పలేదు. సీఎస్‌గా ఉన్నప్పుడు మూడు బ్యారేజీల విషయంలో ఏదైనా తప్పు జరిగినట్లు గుర్తించారా అని కమిషన్ చీఫ్ అడగా.. కమిషన్ అడిగిన ప్రశ్నలకు గుర్తుకులేదు, మర్చిపోయాను, చాలా సంవత్సరాలు అయింది అని సోమేశ్ కుమార్ సమాధానం చెప్పారు. అంతకుముందు ఐఏఎస్ అధికారిని స్మితను కమిషన్ బహిరంగంగా విచారించింది. మేడిగడ్డ, సుందిళ్ళ, అన్నారం బ్యారేజ్‌లో నిర్మాణం, అనుమతులపై స్మితాను ఘోష్ ప్రశ్నించారు. కేబినెట్ అనుమతి లేకుండానే జీఓలు వచ్చాయా అని స్మితను ప్రశ్నించగా.. తనకు తెలియదని స్మితా సబర్వాల్ సమాధానం ఇచ్చారు. ఆనాడు సీఎంవోల పనిచేసినప్పటికీ తన పాత్ర లిమిటెడ్‌నే అని చెప్పుకొచ్చారు. ఆనాడు నిర్మాణ సమయంలో తప్పిదాలు జరిగితే అందుకు సంబంధించిన సమాచారాన్ని సీఎంకు ఇవ్వడమే తన పని అని తెలిపారు. ఎక్కడైతే ప్రాజెక్టులు, బ్యారేజ్‌ల నిర్మాణం జరిగిందో ఆయా జిల్లాలకు కలెక్టర్లతో కోఆర్డినేట్ చేసుకోవడం, సమాచారం సేకరించడం.. సీఎంవో నుంచి సమాచారాన్ని కలెక్టర్లకు చేరవేయడం మాత్రమే తన విధి అని తెలిపారు. తన రోల్ చాలా లిమిటెడ్ మాత్ర అనే సమాధానాన్ని కమిషన్‌కు స్మిత సబర్వాల్ చెప్పారు. రెండు రోజుల పాటు కమిషన్ విచారణ పూర్తి అయ్యింది. శుక్రవారం మరికొంత మంది అధికారులను విచారించనున్నారు. అనంతరం ఈ ప్రాజెక్టు విషయంలో కీలకంగా వ్యవహరించిన ఆనాటి ప్రభుత్వంలోని కీలకమైన వ్యక్తులకు కమిషన్ నోటీసులు ఇచ్చి.. విచారణకు పిలిచే అకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# నటుడు మోహన్‌బాబుకు షాక్

- ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరణ





అక్షర వేదం/హైదరాబాద్,డిసెంబర్ 19: సినీ నటుడు మోహన్ బాబుకు హైకోర్టులో షాక్ తగిలింది. ముందస్తు బెయిల్ కోసం ఆయన తరపు న్యాయవాదులు వేసిన పిటిషన్‌పై హైకోర్టు ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేదు. కనీసం మోహన్‌బాబును సోమవారం వరకు అరెస్ట్ చేయకుండా ఆదేశాలు ఇవ్వాలని ఆయన తరపున న్యాయవాది కోర్టును కోరగా న్యాయమూర్తి అంగీకరించలేదు. మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరించారు. ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా వాడివేడి వాదనలు జరిగాయి. హత్యాయత్నం కేసు పెట్టడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తిని మోహన్ బాబు కలిశారని ప్రతివాది తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. చాలా ప్రభావవంతమైన వ్యక్తి కావడంతో సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని మోహన్‌బాబుకు ముందస్తు బెయిల్ మంజూరు చేయవద్దని కోర్టును ప్రతివాది తరపు లాయర్ కోరారు. అరెస్ట్ భయంతో మోహన్‌బాబు దుబాయి పారిపోయారని కోర్టుకు చెప్పగా.. మోహన్‌బాబు తరపున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది రవి చందర్ తన క్లయింయింట్ దుబాయి పారిపోలేదని తెలిపారు. మోహన్‌బాబు తరపు న్యాయవాది వాదనలు విన్న తర్వాత న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ మోహన్‌బాబు ఇక్కడే ఉన్నారనే విషయాన్ని అఫిడవిట్ రూపంలో తెలియజేయాలని ఆదేశించారు. దీనిపై మోహన్‌బాబు తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ సోమవారం వరకు తన ÷-లకెయింట్‌ను అరెస్ట్ చేయకుండా ఉపశమనం కల్పించాలని కోరారు. మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరించిన న్యాయస్థానం, అఫిడవిట్ దాఖలు చేసిన తర్వాత ముందస్తు బెయిల్‌పై తీర్పు వెల్లడిస్తామని పేర్కొంది. సోమవారంలోపు అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ విచారణను వాయిదా వేసింది.

# రామగుండం పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన సీపీ..





**అక్షర వేదం/రామగుండం:** వార్షిక తనీఖీల్లో భాగంగా రామగుండం సర్కిల్ ఆఫీస్, రామగుండం పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి ఈరోజు తనీఖీ చేసారు. తనీఖీ లో భాగంగా రామగుండం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు పోలీస్ అధికారులు మొక్కను అందజేసి స్వాగతం పలకగా, సాయుధ పోలీసులు గౌరవ వందనం చేసారు. అనంతరం ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పోలీస్ కమిషనర్ డిసిపి , ఎసిపి తో కలిసి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు.అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును,రికార్డ్స్ పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసెస్ లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను, రోడ్డు ప్రమాదాల నివారణకు ,నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు పోలీస్ కమిషనర్ సబ్ ఇన్స్ స్పెక్టరు ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు.ఈ తనిఖిల్లో పెద్దపల్లి దికిపిఒ చేతన ఐపిఎస్.,గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్,రామగుండము సి ఐ ప్రవీణ్ కుమార్ ,రామగుండము ఎస్ఐ సంధ్యారాణి ,ఎన్టిపిసి ఎస్ఉ ఉదయ్ కిరణ్ ,అంతర్గం ఎస్ ఐ వెంకట్ ఉన్నారు.

# పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల ఆకస్మిక దాడి...

**ముగ్గురు అరెస్ట్, పరారిలో ఐదు గురు 7,650/- రూపాయల నగదు స్వాధీనం...**



**అక్షర వేదం/మంచిర్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 19:** రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ ఐపీఎస్ (ఐజి) ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్సు సీఐ రాజ్ కుమార్, టాస్క్ ఫోర్స్ ఎస్ఐ లచ్చన్న మరియు టాస్క్ ఫోర్సు సిబ్బంది కలిసి, మంచిర్యాల జిల్లా కాసిపేట పోలీస్ స్టేషన్ పరిధి వరిపేట గ్రామ శివారులోని చెట్ల పొదలలో పేకాట ఆడుతున్న ముగ్గురు జూదరులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 7,650/– రూపాయల నగదు, పేక ముక్కలు స్వాధీనం చేసుకొని తదుపరి విచారణ నిమిత్తం కాసిపేట పోలీస్ వారికి అప్పగించడం జరిగింది. వారిని పట్టుకునే క్రమంలో 5 గురు జూదగాళ్ళు పరారి అయినారు.**పట్టుబడిన నిందితుల వివరాలు..** కనుకుల తిరుపతి తండ్రి రాజం, 35 సం, ఆర్/ఓ సోమగూడెం, కాసిపేట్,నవనందుల వెంకటేష్ తండ్రి రమేష్, 30సం' నివాసం : బుగ్గగూడెం, కాసిపేట్,అక్కనపల్లి లక్ష్మి పత్తి %ం/శీ% రాజయ్య, 52సం, ఆర్/ఓ.తంగలపల్లి, కాసిపేట,**పరారిలో వున్న వారి వివరాలు..**పత్తిపాక ప్రవీణ్ ఆర్/ఓ అరిపేట, కాసిపేట గుండ్ల సంతోష్ ఆర్ /ఓ బుగ్గగూడెం, కాసిపేట.ఎదుల తిరుపతి ఆర్ /ఓ బుగ్గగూడెం, కాసిపేట,గుండా రాజేందర్ ఆర్/ఓ బుగ్గగూడెం, కాసిపేట,సాయి %తీ/శీ% సోమగూడెం, కాసిపేట

# ప్రాథమిక విద్య బలోపేతం పై సంబంధిత అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించిన పాల్గొన్న కలెక్టర్..

**అక్షరవేదం/పెద్దపల్లి:** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక విద్య బలోపేతం చేసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ పెద్దపెల్లి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన రివ్యూ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రాథమిక విద్యను మన జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో పటిష్టం చేసేందుకు ఉపాధ్యాయులంతా కలిసి కృషి చేయాలని,విద్యార్థులలో పఠనం, గణిత సామర్థ్యాలు పెంచాలని కలెక్టర్ తెలిపారు.జిల్లా అధికారులు పాఠశాలలను సందర్శించినప్పుడు బోధన ప్రక్రియలో కొన్ని లోటు పాట్లు గమనించడం జరిగిందని,వాటిని గుర్తించి అన్ని పాఠశాలలలో వీటిని అభివృద్ధి చేయుటకు జిల్లాలోని ఒక వెయ్యి 75 మంది ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు డిఆర్పీల ద్వారా 14 మండలాలలో కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించడం జరిగిందని అన్నారు.పాఠశాలలో బోధన విధానంలో ఉన్న లోపాలను సవరించుకొని మీ పాఠశాలలోని 80 శాతం పిల్లలలో పఠన,గణిత సామర్థ్యాలు పెంచినట్లయితే జిల్లా స్థాయిలో పాఠశాల ఉపాధ్యాయులకు ప్రోత్సాహక సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని తెలపడం జరిగింది. విద్యార్థులలో సామర్థ్యాలను పెంచుటకై మధ్యాహ్నం షెడ్యూల్ లో ఏడు, ఎనిమిది పీరియడ్స్ ను రిమీడియట్ బోధనను నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి,జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్త పిఎం షేక్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై స్పందించిన పెద్దపల్లి ఎంపీ..



**అక్షర వేదం/న్యూఢిల్లీ, డిసెంబర్ 19:** ఈరోజు పార్లమెంట్ ఆవరణలో జరిగిన నిరసన కార్యక్రమంలో ఎంపీ గడ్డం వంశీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భారత రాజ్యాంగ నిర్మాత మహా గొప్ప వ్యక్తి అంబేద్కర్ ని అవమానించడం సిగ్గు చేటని ఘాటుగా స్పందించారు అమిత్ షా వెంటనే యావత్ భారతదేశానికి క్షమాపణలు చెప్పి మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.అంబేద్కర్ ఆశయాల పరిరక్షణకే పోరాడుతామన్నారు అంబేద్కర్ కేవలం రాజ్యాంగ శిల్పి మాత్రమే కాకుండా, సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్యానికి ప్రాణం పోసిన మహానేత అని గుర్తుకు చేశారు.ఇటువంటి మహానేతపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మన దేశ ప్రజాస్వామ్య భావాలను అవమానించే చర్య నే అని అన్నారు.అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా పార్లమెంట్ ఆవరణలో న్యాయబద్ధమైన పోరాటం చేస్తామన్నారు.కాంగ్రెస్ ఎంపీలతో కలిసి ఈ అంశాన్ని పార్లమెంట్ సమీపంలో గళమెత్తి ప్రశ్నించారు. అంబేద్కర్ ప్రతిష్ఠను కాపాడటానికి కాంగ్రెస్ పార్టీ నిరంతరంగా పోరాటం చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు.వంశీకృష్ణ రాహుల్ గాంధీ తో కలిసి నిరసన కార్యక్రమంలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ దురహంకార విధానాలను ఎండగట్టారు.

# పకడ్బందీగా ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే నిర్వహణ

**• పెద్దపల్లిలోని అమర్ నగర్ చౌరస్తా వద్ద జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వేను పరిశీలించిన కలెక్టర్..**



**అక్షర వేదం/పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్–19:** ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా జిల్లాలో ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం పెద్దపల్లి పట్టణం అమర్ నగర్ చౌరస్తా వద్ద 35వ వార్డులో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వేను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే పై దరఖాస్తుదారులకు ముందస్తు సమాచారం అందించాలని, ప్రజలు సైతం అవసరమైన డాక్యుమెంట్లను సిద్ధం చేసుకోని సర్వే కోసం వచ్చే ఎన్యుమరేటర్ లతో సహకరించాలని కలెక్టర్ సూచించారు. ప్రతిరోజు నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ఎన్యుమరేటర్ లు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తు సర్వే పూర్తి చేయాలని, సకాలంలో సర్వే పూర్తి చేసేందుకు అవసరమైతే అదనపు లాగిన్లు రూపొందించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ప్రతి దరఖాస్తు ద్వారానే ఇంటికి వెళ్లి ప్రస్తుత స్థితి గతి తెలిసేలా ఫోటో యాప్ లో అప్లోడ్ చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు రావడానికి వీలులేదని కలెక్టర్ తెలిపారు.ఈ తనిఖీలలో కలెక్టర్ వెంట పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖనిలో అమిత్ షా దిష్టిబొమ్మ దహనం...!



**అక్షర వేదం/గోదావరిఖని: డిసెంబర్19:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌ను అవమానించే విధంగా పార్లమెంట్ లో మాట్లాడిన కేంద్ర మంత్రి అమిత్ షాను బర్త్ రఫ్ చేయాలని గురువారం గోదావరిఖనిలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర నాయకులు దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంపల్లి సతీష్ మాట్లాడుతూ, ప్రపంచ మేధావి డాక్టర్ భీంరావ్ అంబేద్కర్ భారత దేశానికి రాజ్యాంగాన్ని అందించారని, అలాంటి అంబేద్కర్‌ను అవమానించడమంటే బారత రాజ్యాంగాన్ని, భారత ప్రజలను అవమానించినట్లేనని అన్నారు. కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్‌ను ఎందుకు మొక్కుతున్నారంటూ మాట్లాడటం సరైంది కాదని, ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని, బేషరతుగా క్షమాపణలు చెప్పాలని, భారత ప్రజలను మార్చాలని చూస్తున్న కేంద్ర మంత్రి అమిత్ షాను బర్త్ రఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర నాయకులు దుర్గాప్రసాద్, శ్రీకాంత్, శివాజీ, ఎన్ఎస్‌యుఐ నాయకులు పాల్గొన్నారు.

# శ్రమ,పట్టుదల మరియు క్రమశిక్షణతోనే విజయం సాధ్యం: ఎస్ఐ వెంకటేష్..




**అక్షరవేదం/కాల్వ శ్రీరాంపూర్:** గురువారం మన వేదవ్యాస హై స్కూల్ విద్యార్థులు ఫీల్డ్ విసిట్ లో భాగంగా కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల పోలీస్ స్టేషన్ ని సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటేష్ విద్యార్థులకు పోలీస్ వ్యస్థలో గల విభాగాలు,అధికారులు వారి విధుల గురించి చాలా చక్కగా వివరించారు. అలాగే విద్యార్థులు క్రమశిక్షణ గలా భావి భారత పౌరులుగా ఎదగడానికి పలు సలహాలు ఇచ్చారు. అలాగే సొసైటీలో జరుగుతున్న పలు మోసాల పట్ల ఎలా అప్రమత్తంగా ఉండాలో తెలుపుతూ తగు సూచనలు ఇచ్చారు. విద్యార్థులు సెల్ఫోన్లు అసలే వాడొద్దని అన్ని అనర్థాలకు సెల్ ఫోనే కారణమని ఇది తల్లి దండ్రులు గుర్తించాలని సూచించారు. అలాగే విద్యార్థులకు సోసైటీ లో పలు అంశాలపై అవగాహన కొరకు పలు ఫీల్డ్ ట్రిప్స్ నిర్వహిస్తున్న వేదవ్యాస హై స్కూల్ యాజమాన్యాన్ని ఎస్ఐ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఎస్.వెంకటేష్ తో పాటు, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, మహిళా కానిస్టేబుల్ రజని,స్టేషన్ సిబ్బంది మరియు వేదవ్యాస పాఠశాల కరస్పాండెంట్ జూపాక సౌమ్య మహేష్,ప్రిన్సిపాల్ కోట సదయ్య,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మెట్టు శ్రీకాంత్,తాటికంటి కావ్య,డ్రైవర్ కదం అశోక్ పాల్గొన్నారు.

# అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు కౌంటర్



**అక్షర వేదం/మంథని:**అమీత్ షాపై తక్షణమే దేశద్రోహం కేసు నమోదు చేసి జైలుకు పంపాలన్నారు. పార్లమెంటు సమావేశాల్లో కేంద్ర హెూం శాఖ మంత్రి అమి త్ షా ప్రసంగిస్తూ ఈ మధ్యన అంబేద్కర్ అనే పదం ఫ్యాషన్ అయిపోయిందంటూ హేళనగా మాట్లాడుతూ చిన్న చూపుతో అంబేద్కర్ ని అవమానించే విధంగా ప్రసంగించారని ఆ మాటలను వెంటనే ఉపసంహరించుకోని బేషరతుగా క్షమాపణ చెప్పాలని మంథని బహుజన సమాజ్ వాది నియోజకవర్గ ఇంఛార్జి జనగామ రవికుమార్ డిమాండ్ చేశారు. అంబేద్కర్ పేరును హేళనగా మాట్లాడడం అంటే భారతదేశాన్ని హేళనగ మాట్లాడడమేనని అమిత్ షా కళ్ళు అధికార గర్వంతో నెత్తికెక్కాయని విమర్శించారు. అంబేద్కర్ దేశ అభివృద్ధికి దిక్సూచి అంబేద్కర్ పేరు అనేది ఈ దేశంలో ఈ క్వాలిటీ ప్రిన్సిపుల్ అని ఈ దేశంలో 85 శాతం మంది ప్రజల ఫ్యాషన్ అంబేద్కర్ పేరని తెలిపారు. అమీత్ షాకు అధికార గర్వంతో కళ్ళు నెత్తికెక్కి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా సమాజంలో అలజడి సృష్టించాలని కుట్రలో భాగమే రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసి న అమీషాపై తక్షణమే దేశద్రోహం కేసు నమోదు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

# పెద్దాపుర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సస్పెండ్



**అక్షర వేదం/కోరుట్ల డిసెంబర్ 19:** జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండ లం పెద్దాపూర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ మాధవి లతను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ సత్యప్రసాద్ గురు వారం ఉత్తర్వులు జారీ చేశారు.గురుకులంలో విద్యార్థులు పాము కాటుకు గురి కావడంపై అధి కారులుసీరియస్ అయ్యారు.గురుకులం నిర్వహణలో ప్రిన్సిపల్ నిర్లక్ష్యంగా వ్యవ హరించినట్లు అధికారుల విచారణలో తేలడంతో మాధవి లత ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# పెద్దాపూర్ గురుకుల పాఠశాలను మరోచోటుకి తరలించాలి



**అక్షర వేదం/కోరుట్ల డిసెంబర్ 19:** మెట్ పల్లి మండలంలోని పెద్దాపూ ర్ గురుకుల పాఠశాల విద్యార్థుల తల్లి దండ్రులు గురువారం మెట్ పల్లి ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. గురుకులంలో విద్యార్థులు తరచూ పాముకాటు కు గురవుతున్న నేపథ్యం లో గురుకుల పాఠశాలను మరో చోటకి తరలించాలని డిమాండ్ చేశారు. మరో చోటకి తరలిస్తామని హామీ ఇస్తేనే రాస్తా రోకో విరమిస్తామన్నారు. రాస్తారోకోతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ స్తంభించింది.ఈ ని రసనలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న ఫోన్‌ని అప్పగించిన సీఐ

**అక్షర వేదం/కోరుట్ల డిసెంబర్ 19:** మెట్ పల్లి పట్టణంలోని సాయిబా బా గుడి సమీపాన ఒక మొబైల్ ఫోన్ పడి ఉండటం గమనించిన మెట్ పల్లి కి చెందిన ప్రణయ్ అనే వ్యక్తి ఆ ఫోన్‌ను పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి సిఐ నిరంజన్ రెడ్డి కి అప్పగించారు.ఆ ఫోన్ టెక్నో స్పా ర్క్ మోడల్‌కు చెందినది అని దాని విలువ సుమారు 10000 రూపా యలు ఉంటుందని సిఐ ని రంజన్ రెడ్డి దర్యాప్తు చేపట్టి ఆ ఫోన్ మ ధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రైల్వే కూలీ సందీప్ భాస్క ర్‌కు చెంది నదని తెలుసుకుని సిఐ భాస్కర్‌ను పిలిపించి ఆయనకు ఫోన్‌ను తిరిగి అప్పగించారు.ఈఘటన పోలీసుల నిజాయితీకి నిదర్శనం అని తమ కు లభించిన అవకాశాన్ని దుర్వి ని యోగం చేయకుండా పోలీసులు ఎంతో జాగ్రత్తగా విచారణ చేసి యజమానికి ఫోన్‌ను తిరిగి ఇచ్చా రు ఈ చర్య పో లీసులపై ప్రజ లకు న్న నమ్మకాన్ని మరింత పెంచుతుం దని సీఐ నిరంజన్ రెడ్డి అన్నారు



# కేంద్ర మంత్రి అమీత్ షా వాక్యాలకు నిరసనగా కార్యక్రమం



**అక్షర వేదం/కోరుట్ల డిసెంబర్ 19:** భారత్ ముక్తి మోర్చా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం.మెట్ పల్లి అం బేద్కర్ పార్కులో కేంద్ర హెూమ్ మి నిస్టర్ అమిత్ షా డాక్టర్ బాబాసా హెబ్ అంబేద్కర్ పట్ల అవమానిం చే రకంగా రాజ్యసభలో మాట్లాడ దం జరిగింది ఆయనఏమంటా దంటే అంబేద్కర్ అంబేద్కర్ అని స్మరించుకునే బదులు ఏ భగవం తుని స్మరించుకున్నట్లయితే ఏడు జన్మలకు సరిపడా పుణ్యం వస్తుం దని అంటాడు ఈ దేశంలోని బహు జనులకు జీవించేటి హక్కు సామా జిక ఆర్థికపరమైనటువంటి హక్కు లను కల్పించినటువంటి బాబాసా హెబ్ అంబేద్కర్ కూడా మాకు దై వంతో సమానం కాబట్టి ఆయనను అవమానించడం అంటే యావత్ దేశంలోని బహుజనులను అవమా నించినట్టే ఒక ఉన్నతమైనటువంటి పార్లమెంట్ వ్యవస్థను రాజ్యాంగా న్ని కూడా అవమానిం చినట్టే కాబ ట్టి తక్షణమే క్షమాపణలు చెబుతూ మంత్రి పదవికి రాజీనామా చేయవ లసిందిగా డిమాండ్ చేస్తున్నాం ప్ర తిపక్షాలను అంబేద్కర్ ను ఎప్పు డు అవమానించిన వారే అంటూ చెప్పడమే గాని ఇప్పుడు అధికార పక్షంలో ఉండి మీరు కూడా అలాగే ఆయన పట్ల వివక్షతను చూపుతు న్నారు రాజ్యాంగం పట్ల నిబద్ధత లేకపోగా మనువాదాన్ని బలపరిచే విధంగా మాట్లాడడం జరుగుతుం ది కాబట్టి ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృత్తం అయితే దేశ వ్యాప్తంగా ఉద్యమాన్ని చేపట్ట డానికి మేము సిద్ధంగా ఉన్నామం టూ తెలపడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ఐ ఎల్ పి ఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దయ్య రాజారాం బీ ఎస్పీ జిల్లా సీనియర్ నాయకులు బత్తుల లక్ష్మణ్ గురుకులాల రాష్ట్ర కమిటీ మెంబర్ గోరుమంతుల సు రేందర్ బుద్ధిష్ట్ ఇంటర్నేషనల్ నె ట్వర్క్ జిల్లా అధ్యక్షులు మరియు సోమడి శ్యాం ప్రసాద్ నీరటి రాజేం దర్ మద్దెల లక్ష్మతి మేకల ఉపేంద్ర ఆసతి శివకుమార్ అంబటి రాజేం దర్ బత్తుల వెంకటేష్ కారం భూమేష్ దూరం దిలీప్ సజ్జన పవన్ పాల్గొన్నారు.

# సింగరేణి సంబరాల వేళ... అధికారుల నిర్లక్ష్యానికి మరో కార్మికుడు మృతి..

- రక్షణ అధికారుల నిర్లక్ష్యంతోనే కార్మికుడు మృతి చెందాడని కార్మికుల ఆరోపణ..



**అక్షర వేదం/మణగూరు: డిసెంబర్19:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పీకే ఒసిపి 2వ గనిలో గురువారం డంపింగ్ యార్డ్ లో డంపర్ బోల్తా కొట్టిన ప్రమాదంలో సింగరేణి ఈపి ఆపరేటర్ మాల్ చంద్ దుర్మరణం పాలయ్యాడు. ప్రమాదాన్ని ముందే గమనించిన ఈపి ఆపరేటర్ తప్పించుకునేందుకు డంపర్ నుండి బయటకి దూకే ప్రయత్నంలో తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానిక కార్మికులు పేర్కొంటున్నారు. పోస్ట్ మార్టం నిమిత్తం స్థానిక సింగరేణి ఆసుపత్రికి తరలించారు. ఇటీవల జరిగిన బదిలీలలో మాల్ చంద్ కొత్తగూడెం నుండి మణుగూరు ఓసి కి బదిలీపై వచ్చినట్లు సమాచారం.. మరొక ఏడు నెలల్లో ఉద్యోగ విరమణ చేయాల్సి ఉండగా నేడు మృతి చెందడం పట్ల వారి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.కాగా పీకే ఓ సి 2లో గత పది ఏళ్ల నుండి అధికారులు రక్షణ పట్ల కనీస సౌకర్యాలు కల్పించడం లేదని అలాగే ఏళ్ల నుండి ప్రాజెక్ట్ అధికారులు, సేఫ్టీ అధికారులు బదిలీలు కాకుండా అక్కడే పాతుకుపోయి, కార్మికుల ప్రాణాలు పోయిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కార్మికులు నాయకులు ఆరోపిస్తున్నారు. సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేల సంబరాలు చేసుకోవాల్సిన కార్మికులకు, కార్మిక కుటుంబాలకు, కార్మికుడు మృతి చెందిన వార్త తీవ్ర ఆవేదన కలిగిస్తుంది. ఇకనైనా ఇలాంటి సంఘటనలు జరగకుండా పై అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సేఫ్టీ విషయంలో తక్షణ జాగ్రత్తలు చేపట్టాలని కార్మికులు కోరుతున్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వాల నిరంకుశత్వం, దోపిడీ గుణం

- విద్యనభ్యసించే వారి పాలిట శాపం
- మేడ్చల్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి

**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి, ఘట్కేసర్,డిసెంబర్ 19:** గత ప్రభుత్వం మరియు ప్రస్తుత ప్రభుత్వాల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల విడుదల జాప్యం వల్ల విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్న ఘట్కేసర్ శ్రీనిధి కాలేజీలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నాలో పాల్గొని ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నిత్య కళ్యాణం పచ్చ తోరణం లాగా అనునిత్యం సమస్యల సుడిగుండమైందని,తానే స్వయంగా గత వారం రోజులుగా వేరు వేరుగా నిరసన తెలుపుతు బాధిత తరపున పోరాటం చేస్తున్నానని అన్నారు.సుమారు పదివేల కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు కళాశాలలో యాజమాన్యాలకు చెల్లించాల్సి ఉంది.రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఘట్కేసర్ శ్రీనిధి యాజమాన్యం విద్యార్థులను ఫీజులు సొంతంగా చెల్లించాలని, సర్టిఫికెట్లు ఇవ్వకుండా జలగల్లా పీల్చిపిప్పి చేస్తుందన్నారు.కాని డబ్బే పరమావధిగా వ్యవహరిస్తున్న శ్రీనిధి యాజమాన్యం చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాము..ఇప్పటికైనా శ్రీనిధి యాజమాన్యం కళ్ళు తెరిచి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయకుండా ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించాలి అన్నారు.



# హార్ట్ బీట్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో సంగీత విభావరి...



**అక్షరవేదం/పెద్దపల్లి:** పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో గురువారం హార్ట్ బీట్ ఫౌండేషన్ ఫర్ ది విజువల్లీ ఇంపైర్డ్, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో సంగీత విభావరి నిర్వహించారు.ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ని అవయవాలు సరిగా ఉండి కూడా జీవితంలో ఏమీ సాధించలేని వారికన్నా, చూపు లేకున్నా ఆత్మవిశ్వాసంతో తమ కళను సాకారం చేసుకునే దిశగా సాధన చేసి తమ అద్భుతమైన గాత్రంతో పాటలు పాడడం, మిమిక్రీ చేయడం, విద్యార్థులకు స్ఫూర్తినిచ్చే విషయాలు చెప్పడం నిజంగా అభినందనీయం అన్నారు. స్వయంగా అంధుడైన నిర్వాహకులు కేవలం తన కోసమే ఆలోచించకుండా, ఇతరులపై ఆధారపడకుండా ఎంతో మంది అంధులకు సహాయం చేస్తూ వారి జీవితాలకు వెలుగును ఇచ్చే దిశగా కృషి చేస్తున్న హార్ట్ బీట్ ఫౌండేషన్ నిర్వాహకులను అభినం దించారు. ఇలాంటి సంస్థకు చేయూతగా మన పాఠశాల విద్యార్థులు కూడా తమకు తోచినంతగా విరాళాలు సేకరించి వారికి అందించాల్సిందిగా విద్యార్థినీ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ విభావ రిలో గాయనీ గాయకులు పాడిన పలు పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి.పిల్లలంతా చప్పట్లతో గాయకు లను ఉత్సాహపరిచారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, ఉపాధ్యాయ బృందం,ఫౌండేషన్ నిర్వాహకులు,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థలకు షీటీం అవగాహన సదస్సు...



**అక్షరవేదం/రామగిరి:** రామగుండం సి.పి ఆదేశాల మేరకు, షి టీం ఇంచార్జ్ మల్లన్న ఆధ్వర్యంలో రామగిరి మండల్ బేగంపేట్ గ్రామం లోని జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది.అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత,ఆన్లైన్ మోసాలపై,ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని, ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు.అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు, లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని,ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఆకతాయిల నుండి ఎలా రక్షణగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షి టీం సభ్యుడు సురేష్, భరోసా టీమ్, హెడ్ మాస్టర్ ఎం.రాంకిషనరావు ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన

- ముఖ్య అతిధులుగా తెలంగాణ వికలాంగుల సహకార సంస్థ ఛైర్మన్ ముత్తినేని వీరయ్య
- సూర్యాపేట జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ వంగ వీటి రామారావ్, మున్సిపల్ ఛైర్మన్ సామినేని ప్రమీల,AJC రాంబాబు



**అక్షర వేదం/సూర్యాపేట డిసెంబర్ 19:** బాలల వైజ్ఞానిక ప్రదర్శన సందర్భంగాముత్తినేని వీరయ్య మాట్లాడుతూ వివిధ పాఠశాల లనుండి వచ్చిన విద్యార్థులు ప్రదర్శనలు నన్నెంతో ఆకర్షించినవి అన్నారు.ప్రత్యేకించి చంద్రిక, టీం ప్రదర్శించిన తంబ్ ఆధారిత ఓటింగ్ చాలా బాగుంది అన్నారు పార్లమెంట్ , అసెంబ్లీ ఎన్నికలలో ఈ తరహా యంత్రాలు వస్తే EVMలపై అనుమానాలు తొలగిపోతాయన్నారు.టీచర్లు అందరు విద్యార్థులు లో మానసిక స్థైర్య ము నింపాలి అని, వారిని ఆత్మ న్యూనతా భావం కి లోను కాకుండా చూడాలి అని,మార్కులు పై ప్రాధాన్యత కాకుండా కాన్సెప్ట్ ఒరియెంటేషన్‌లో విద్య ను అందించాలి అని, తల్లి తండ్రులకి కూడా రెగ్యులర్ గా కౌన్సెలింగ్ ఇస్తూ విద్యార్థుల్లోదాగి ఉన్న సృజనాత్మకత నీ వెలికి తీయాలి అనీ అన్నారుమొదటిసారి హిరా సింఘాల్ సివిల్స్ సాధించినప్పటికీ ప్రభుత్వము పోస్టింగ్ ఇవ్వకుండా ఇబ్బంది పెట్టినా ఆత్మ స్థైర్యం కోల్పోకుండా సివిల్స్ పరీక్షలో మొదటి ర్యాంక్ సాధించి ఇవాళా సోషల్ జస్టిస్ మంత్రిత్వ శాఖ కీ బ్రాండ్ అంబాసిడర్ గా , మొదటి సారీ మహిళా, శిశు సంక్షేమ శాఖ నుండీ అవార్డు పొందిన వ్యక్తీ గా భారత దేశం గర్వించేలా ఉంది అన్నారు ఇలాంటి వారి జీవితాలను విద్యార్థులకి చెప్పాలి అని తద్వారా విద్యార్థులు ను ఆత్మహత్యలు నుండీ కాపాడవచ్చు అన్నారు. DEO అశోక్ మాట్లాడుతూ ఈ విజ్ఞాన ప్రదర్శన నీ ఈ స్థాయిలో సక్సెస్ చేసిన టీచర్ల కీ, వివిధ కమిటీలకు ధన్యవాదాలు తెలియ జేశారు జిల్లా లో ఉన్న విద్యార్థులు మేధో సంపత్తి వెలికి తీయడానికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.మున్సిపల్ వైస్ ఛైర్మన్ కందుల కోటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.



# లేడీస్ క్లబ్ మహిళలకు ఆటల పోటీలు

**అక్షరవేదం/రామగిరి:** సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం స్థానిక సి.ఎన్.సి.ఓ.ఎ క్లబ్ నందు మహిళలకు నిర్వహించిన ఆటల పోటీలను లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు అలివేణి సుధాకరరావు, విజయలక్ష్మి వెంకటేశ్వర్లు ప్రారంభించారు.వీటిలో భాగంగా మహిళలకు బాల్ ఇన్ ద సర్కిల్,బాంబింగ్ ద సిటీ,రోలింగ్ బాల్ మొదలగు ఆటల పోటీలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఈ పోటీలలో మహిళలు అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొనడం చాలా సంతోషమని,ఇలాంటి పోటీలను సింగరేణి సంస్థ గత కొద్ది సంవత్సరాలుగా నిర్వహిస్తుందని అన్నారు.ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన మహిళలకు స్థానిక రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణం నందు ఈనెల 23న సాయంత్రం 6 గంటలకు నిర్వహించనున్న సింగరేణి దినోత్సవ వేడుకల్లో బహుమతులు అందజేయబడునని తెలియజేశారు. సింగరేణి దినోత్సవ వేడుకల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సంయుక్త కార్యదర్శి హరిణి,లేడీస్ క్లబ్ కమిటి సభ్యులు కోమలి,ప్రసన్న,లావణ్య,సేవా కోఆర్డినేటర్ సుధాకర్,నిర్వాహకులు నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు



**అక్షరవేదం/రామగిరి:** సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జి.యం. కార్యాలయం నందు రామగుండం-3,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వివిధ గనులు, విభాగాలలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులకు నిర్వహించిన ఆటల పోటీలను ఎస్వోటుజియం గుంజపడుగు రఘుపతి ప్రారంభించారు.వీటిలో భాగంగా మహిళా ఉద్యోగులకు బాల్ ఇన్ ద సర్కిల్,బాంబింగ్ ద సిటీ,రోలింగ్ ది బాల్ మొదలగు ఆటల పోటీలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఇలాంటి పోటీలను సింగరేణి సంస్థ గత కొద్ది సంవత్సరాలుగా నిర్వహిస్తుందని అన్నారు.ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన మహిళా ఉద్యోగులకు ఈనెల 23న సాయంత్రం 6 గంటలకు స్థానిక రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణం నందు నిర్వహించనున్న సింగరేణి దినోత్సవ వేడుకల్లో బహుమతులు అందజేయబడునని తెలియజేశారు. సింగరేణి దినోత్సవ వేడుకల్లో కుటుంబ సమేతంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఏరియా సేఫ్టీ ఆఫీసర్ యం. రామ్మోహన్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డిపియం గుర్రం శ్రీహరి,సేవా కోఆర్డినేటర్ సుధాకర్,నిర్వాహకులు నరసింహ రెడ్డి,నాగరాజు,రవి, తదితరులు పాల్గొన్నారు.

# మెట్ పల్లి డిపోలో డైయల్ యువర్ డి.ఎం కార్యక్రమం



**అక్షర వేదం/కోరుట్ల డిసెంబర్ 19:** శుక్రవారం రోజున సాయంత్రం 4.00 గం టల నుంచి 5.00 గంటల వరకు డైల్ యువర్ డి. ఎం. ఫోన్ ఇన్ కార్యక్రమం నిర్వయించబడును.కావున మెట్ పల్లి డిపో పరిది లో గల ప్రయాణికులందరూ ఈ సదవకాశన్ని వినియోగించుకొని ఈ కార్యక్రమంలో పాల్గొని మీ యెక్క సమ స్యలను తెలుపగలరని మరియు డిపో అభివృద్ధి కి మీ సలహాలు సూచనలు అందించవలసిందిగా డిపో మేనేజర్ టి దేవరాజ్ కోరారు.సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ :9959225927

# పదేళ్లలో రూ.84 లక్షల కోట్ల ఆర్థిక తెలంగాణా: ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



**అక్షర వేదం/హైదరాబాద్:** రానున్న పది సంవత్సరాల్లో తెలంగాణాను ట్రిలియన్ డాలర్ల రూ.84 లక్షల కోట్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఐటీ,పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పునరుద్ఘాటించారులి. కృత్రిమ మేథ, సెమీ కండక్టర్స్, క్వాంటమ్ కంప్యూటింగ్ లు చోదక శక్తులుగా ఈ అసాధారణ ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తాయని ఆయన వెల్లడించారు.కృత్రిమ మేథలో దిగ్గజ సంస్థ ఫెనామ్ హైటెక్ సిటీలో శుక్రవారం నాడు నిర్వహించిన ఐయామ్ ఫెనామ్ ఇండియా సదస్సు ముగింపు సందర్భంగా శ్రీధర్ బాబు ప్రసంగించారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా భవిష్యత్తు అవసరాలకు సరిపడా నిపుణులైన మానవ వనరులను అందిస్తామని ఆయన తెలిపారు. ప్రతిభావంతులకు అవకాశాలు కల్పించడం ద్వారా యువతలోని పూర్తి సామర్థ్యాలను వెలికితీయడంలో హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న ఫెనామ్ లాంటి యూనికార్న్ సంస్థలు సహాయ పడాలని ఆయన ఆకాంక్షించారు. కృత్రిమ మేథ,ఆటోమేషన్ వినియోగం ద్వారా విప్లవాత్మక మార్పులు సృష్టించడంలో ఉన్న అవకాశాలపై ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి 500 మందికి పైగా హెచ్ ఆర్ నిపుణులు,చీఫ్ ఎక్స్ పీరియన్స్ అధికారులు ఆవిష్కర్తలు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఒలింపియన్ అభినవ్ బింద్రా,ఫెనామ్ అధ్యక్షుడు,సహ వ్యవస్థాపకుడు హరి బైరెడ్డి, ప్రభుత్వ ఐటీ సలహాదారు సాయి కృష్ణ, ఐటీ స్ట్రాటెజిస్ట్ శ్రీకాంత్ లంకా తదితరులు పాల్గొన్నారు.

# డిఎం మేడం మా బాధలు గమనించండి

**• తొర్రూర్ నుండి వలిగొండ, చౌటుప్పల్ ద్వారా డిల్ శుక్ నగర్‌కు బస్సు ప్రారంభించండి**

**అక్షర వేదం/తొర్రూరు ప్రతినిధి, డిసెంబర్ 19:** వరంగల్ రీజినల్ లో తొర్రూర్ డిపో కి ఎంతో ప్రాధాన్యత గలదు. తొర్రూర్ నుండి మోత్కూరు ఉప్పల్ రింగ్ రోడ్డు వరకు ప్రతి 20 నిమిషాలకు ఒక బస్సు వెళుతుంది. తొర్రూరు డిపోకు సంబంధించిన బస్సులు మాత్రమే ఈ రూట్ లో ప్రయాణిస్తున్నాయి. తొర్రూర్ నుండి ఖమ్మం, హన్మకొండ మూడు డిపోల బస్సులు ప్రయాణిస్తున్నాయి. ఉదయం 5 గంటలకు హైదరాబాద్ డిపోకు చెందిన బస్సు దిల్ షుక్ నగర్ లో బయలుదేరిన బస్సు చౌటుప్పల్, వలిగొండ,మోత్కూర్ ద్వారా తొర్రూరుకు ఉదయం 10:30 కు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో 11 గంటలకు తొర్రూరు లోబయలుదేరి అదే మార్గం గుండా తిరిగి వెళుతుంది. ఒకే బస్సు కావడంతో ప్రయాణికుల రద్దీ పెరిగిపోయి అనేక అవస్థలు ఎదుర్కొంటున్నామని ప్రయాణికులు పేర్కొంటున్నారు. తొర్రూర్ నుండి మోత్కూరు ద్వారా వివిధ రకాల ఉద్యోగులు ఆఫీసులకు వెళ్లెందుకు బస్సులు లేకపోవడంతో ఆటోలపైనే అధిక చార్జీలు వెచ్చించి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వాపోతున్నారు. తొర్రూర్ డిపో మేనేజర్ ఉదయం 6 లేదా 7 గంటల ప్రాంతంలో తొర్రూర్ నుండి బయలుదేరే విధంగా మోత్కూరు, వలిగొండ, దిల్ షుక్ నగర్ వెళ్లి అదే రూట్ లో తిరిగి వచ్చే విధంగా ఒక బస్సును ఏర్పాటు చేయాలని ఈ ప్రాంతంలో ప్రయాణించే ప్రయాణికులు వేడుకుంటున్నారు. గతంలో ఉన్న రోడ్డు కన్నా ఇప్పుడు ఫోర్ వే తయారు కావడంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా హ్యాపీగా ప్రయాణం చేసే వీలు కలుగుతుందని ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రయాణికుల కోరిక మేరకు బస్సును ప్రారంభించాలని కోరుతున్నారు. మీరు ప్రారంభించే ఈ బస్సు పది రోజుల వరకు ఇలాంటి స్పందన ఉండకపోవచ్చు అందరికీ తెలిసే విధంగా మా ప్రయత్నం కూడచేస్తాము.

# శాంతియుతంగా రైతు కన్నీటి రిలే దీక్షకు పంట రుణమాఫీపై ఐక్య పోరాటం చేస్తాం

**• మద్దతు తెలిపిన ప్రజా సంఘాలు**

**అక్షర వేదం/కురవి : డిసెంబర్19:** రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ మేరకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికి పూర్తి స్థాయిలో పంట రుణమాఫీ కై ఐక్యంగా రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం చేస్తామని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ భీమా నాయక్, తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు పేరం వీరాస్వామి, గిరిజన సామాజిక చైతన్య కమిటీ రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ నాయక్ అన్నారు. కురవిలో రైతు బేతమళ్ళ సహదేవ్ రైతులందరికి పంట రుణమాఫీ చేయాలని కోరుతూ చేపట్టిన రైతు కన్నీటి రిలే నిరహార దీక్ష గురువారానికి 5వ రోజుకు చేరింది. ఈ దీక్షకు ఎల్ హెచ్ పి ఎస్, ఎరుకల సంఘం, వికలాంగుల సంఘాలు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.., అన్ని అర్హతలు ఉన్న రైతు సహదేవ్ తో పాటు రైతురుణమాఫీ కానీ ఎందరో రైతులు రుణమాఫీ జరగక ఇబ్బంది పడుతూ బ్యాంకుల, అధికారుల చుట్టూతిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రూ. 2 లక్షల లోపు రైతులందరికి రుణమాఫీ చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో సుమారు 33 శాతం రైతులకు రుణమాఫీ జరుగలేదన్నారు. ప్రభుత్వం వచ్చి ఏడాది దాటినా మొదటి, రెండవ, మూడవ, నాలుగు వ విడతగా రుణమాఫీ పూర్తి చేశామంటున్నా ప్రభుత్వానికి రైతు దీక్ష కనివిప్పి అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వానికి దళిత రైతు దీక్షతో కనివిప్పు జరిగి రాష్ట్రంలో రుణమాఫీ కానీ రైతులందరికి రుణమాఫీ చేయాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని వారు హెచ్చరించారు. గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు కిషన్ నాయక్, వికలాంగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి దారాంషోత బాలు నాయక్, బిజెపి కురవి మండల మాజీ అధ్యక్షులు బద్రి గౌడ్, జనసేన పార్టీ మండల అధ్యక్షులు బూర్గుల ఉపేందర్ , దళిత సంఘం నాయకులు కిన్నెర మల్లయ్య, తెలంగాణ ఎరుకల సంఘం జిల్లా ఇన్చార్జి కట్ట పాపయ్య, జిల్లా సహాయ కార్యదర్శి కుంభం ప్రశాంత్, జిల్లా యూత్ అధ్యక్షులు కోట ఎల్లేష్, మహేష్ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి నిమశెట్టి మహేష్, జిల్లా నాయకులు పేరం బక్కయ్య, మాల జర్నలిస్ట్ సంఘ నాయకులు బేతమళ్ల అశోక్, కొప్పుల శ్రీనివాస్, సిపిఐ గ్రామ కార్యదర్శి తురక రమేష్, ఉద్యమకారుడు బాదావత్ భాస్కర్ పాల్గొన్నారు.

# కేంద్ర హోం మంత్రి అంబేద్కర్‌ను పార్లమెంటులో మాట్లాడిన తీరు బాధాకరం: కుశన్న పెల్లి రవి

**అక్షర వేదం/వెల్గటూర్, 19:** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం దేశ ప్రజానీకాన్ని రాజ్యాంగాన్ని అనుసరించి విధి విధానాలతో పరిపాలించాల్సిన పాలకులు దేశంలోనే అత్యున్నత పదవిలో కొనసాగుతున్న కేంద్ర హోం మంత్రి పార్లమెంటులో మాట్లాడిన తీరు చాలా బాధాకరమని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుషన్న పెల్లి రవి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు.అత్యున్నత స్థానంలో ఉండి రాజ్యాంగ ప్రదాత భారత దేశ దిక్సూచి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ గారిని అవమానించేలా దేశ పార్లమెంటు నిండు సభలో మాట్లాడిన తీరు ఈ దేశంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీ.సీ, మైనార్టీ వర్గాలు బాధపడి, బలహీనపడేలా కేంద్ర హోం మంత్రి మాటలు ఉండడం చాలా బాధాకరం ఇలాంటి మాటలు దేశ పార్లమెంటు రికార్డులనుంచి తొలగించి భావితరాలకు మంచి పాలనను అందించే విధంగా చూస్తూ బడుగు బలహీన వర్గాలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర కమిటీ పక్షాన డిమాండ్ చేశారు .

# రాష్ట్ర పరిధిలో జీవో 317 స్థానికత అంశాన్ని పరిష్కరించాలి

**అక్షర వేదం,హైదరాబాద్:** రాష్ట్ర పరిధిలోని 317 జీవో స్థానికత అంశాన్ని పరిష్కరించాలని జీవో 317 జేఏసీ నేతలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం జేఏసీ నాయకులు విజయకుమార్, నాగేశ్వరరావు, సందీప్, మధుసూదన్ చారి, చాముండేశ్వరి, వినోద, హారతి తదితరులు మాట్లాడుతూ శాసనమండలిలో జీవో 317 స్థానికత అంశాన్ని చర్చించిన ఎమ్మెల్సీలు ఏవైఎన్ రెడ్డి, తీన్మార్ మల్లన్న, ప్రొఫెసర్ కోదండరాం, జీవన్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలిపారు. 32 మంది మరణాన్నికి కారణమైన చీకటి జీవో 317 పైన గురువారం చర్చకు రావడం శుభ పరిణామన్నారు.గత కొంతకాలంగా ఉద్యోగ ఉపాధ్యాయులు పడుతున్న వేదనను కష్టాలను పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర పరిధిలోని స్థానికత అంశాన్ని పరిష్కరించాలనే విషయంపై శాసన మండలిలో పలు సూచనలు సలహాలు చేసిన ఎమ్మెల్సీల కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్సీలు సూచించిన విధంగానే జీవో 317 పేర 28 ప్రొటెక్షన్ క్లాస్ ప్రకారం గ్రీవియన్స్ లో అప్లై చేసుకున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు స్థానిక ఆధారంగా రీ అలకేట్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు. గతంలో సీఎం రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్ష హోదాల ఇచ్చిన మాట ప్రకారం జీవో 317 బాధితులకు న్యాయం చేసి మాట నిలబెట్టు కోవాలన్నారు. ఉపాధ్యాయ ఉద్యోగులు మహిళలు పడుతున్న మానసిక వేదన కష్టాలను దూరం చేసి వచ్చే నూతన సంవత్సరం కానుకను గా స్థానికత కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

# దళితుల భూములు తిరిగి ఇచ్చేయాలి

**• శాసనసభలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**



**అక్షర వేదం/కరీంనగర్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 19:** హరితహారం, క్రీడా ప్రాంగణాలు, స్మశాన వాటికల కోసం తీసుకున్న దళితుల భూములను తిరిగి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం శాసనసభ సమావేశాల్లో పాల్గొన్న ఆయన ఈ అంశాన్ని సభలో ప్రస్తావిస్తూ ప్రసంగించారు. గతంలో ప్రభుత్వం దళితులకు ఇచ్చిన అసైన్డ్ భూములను హరితహారం, క్రీడా ప్రాంగణాలు, స్మశాన వాటికల నిర్మాణాల పేరిట తీసుకున్నారని,వాటన్నింటిని దళితులకు తిరిగి ఇచ్చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. ఇచ్చిన భూములను ప్రజా అవసరాల పేరిట తిరిగి తీసుకోవడం వల్ల దళితులకు అన్యాయం జరిగిందని, ఆ భూములను తిరిగి ఇవ్వడం ద్వారా న్యాయం చేయాలని, ఈ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. **""చొక్కారావుపల్లెలో భూసమస్యను పరిష్కరించాలి""** మానకొండూర్ నియోజకవర్గంలోని గన్నేరువరం మండలం చొక్కారావుపల్లిలో కొంతమంది రైతులకు సంబంధించిన పట్టా భూముల విషయంలో ధరణిలో జరిగిన తప్పిదాన్ని సవరించాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. చొక్కా రావుపల్లెలో కొంత మంది రైతులు 1958 నుంచి పట్టా భూములు కలిగి ఉన్నారని, సర్వే నెంబర్ లో 163 ఎకరాల పట్టా భూములు కాగా, ధరణిలో 153 ఎకరాలను ప్రొహిబిటెట్ గా చూపించిన విషయాన్ని సభా దృష్టికి తీసుకు వచ్చారు. ధరణిలో దొర్లిన తప్పిదం వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారని, అవసరాల నిమిత్తం ఆ భూములను విక్రయించలేకపోతున్నారన్నారు.ఈ సమస్యను పరిష్కరించాలని గత ప్రభుత్వానికి అనేక పర్యాయాలు విజ్ఞప్తి చేసినా ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ధరణిలో దొర్లిన తప్పిదాలను వెంటనే సవరించి చొక్కారావుపల్లె రైతులకు న్యాయం చేయాలని ఆయన రెవెన్యూశాఖామంత్రిని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా తీసుకు వస్తున్న భూమాత ను ధరణి మాదిరి కాకుండా చూడాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి కోరారు.

# యూటీఎఫ్ రాష్ట్ర 6వ మహాసభలను జయప్రదం చేయండి

**• టిఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్**




**అక్షర వేదం/కురవి, డిసెంబర్19:** డిసెంబర్ 28, 29, 30 తేదీలలో నల్లగొండ లో జరిగే తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర 6 వ విద్యా వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయాలనీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ ఉపాధ్యాయులను కోరారు. . కురవి ఉన్నత పాఠశాలలో గోడ పత్రికలను ఆవిష్కరించి మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో జరిగే రాష్ట్ర 6వ విద్యా వైజ్ఞానిక మహాసభలలో తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగ పరిస్థితులు, ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి, విద్యారంగా సమస్యల పరిష్కారానికి, ఉపాధ్యాయుల సమస్యల పై, వివిధ విద్యారంగా అంశాలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. మహాసభల మొదటి రోజు నల్లగొండ పట్టణంలో ఉపాధ్యాయుల మహా ప్రదర్శన ర్యాలీ, బహిరంగ సభ ఉంటుందని, బహిరంగ సభలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుకేందర్ రెడ్డి, రోడ్డు - భవనాల, సినిమాటోగ్రాఫి మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళీ, పాఠశాల విద్య డైరెక్టర్ ఇ వి నర్సింహారెడ్డి మరియు పార్లమెంట్ సభ్యులు, శాసనసభ సభ్యులు పాల్గొంటారు అన్నారు. ఈ మహాసభలలో సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుపై, 317 లో స్థానికత కోల్పోయిన వారి సమస్యలపై , కేజీబీవీ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేసి మినిమం బేసిక్ పే చెల్లించాలనే, గురుకుల పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలపై, పలు విద్యారంగా సమస్యల పరిష్కారంపై చర్చించి భవిష్యత్ పోరాట కార్యాచరణ చేస్తామన్నారు. ఈ మహాసభలకు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై జయప్రదం చేయాలనీ కోరారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు,జిల్లా కార్యదర్శి పి మంజుల, ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు పి లక్ష్మయ్య, ఉపాధ్యాయులు సీహెచ్ ప్రదీప్, ఎన్ లక్ష్మణ్ రావు, పి మాధవి, రవీందర్, యాకమ్మ, రాజు, రవీందర్, రాజేందర్, ద్రైద వెంకటేశ్వర్లు, బొందిలి వెంకన్న, లక్ష్మి, విజయలక్ష్మి, విజయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



**అక్షరవేదం/మంథని:** బుధవారం రోజున సీఎం కప్ లో భాగంగా మంథని జూనియర్ కళాశాల గ్రౌండ్ లో నిర్వహించిన జిల్లాస్థాయి లాన్ టెన్నిస్ పోటీలో సుంకరి జగదీశ్వర్ గోల్డ్ మెడల్ తో మొదటి స్థానంలో, విజయ్ కుమార్ రెండో స్థానంలో,పోలు రామకృష్ణ మూడవ స్థానంలో, తీగల నరేష్ నాల్గవ స్థానంలో, పోతరవేన వినోద్ ఐదవ స్థానంలో నిలిచి ఈనెల 27నుండి ఎల్బీ స్టేడియం లో జరుగు రాష్ట్ర స్థాయి సీఎం కప్ లాన్ టెన్నిస్ పోటీలకు కొమురోజు శ్రీనివాస్ పిడిఎస్ జిఎఫ్ జనరల్ సెక్రటరీ పెద్దపల్లి ఆధ్వర్యంలో ఎంపికైనారు.

# డయల్ యువర్ కార్యక్రమం



**అక్షర వేదం/మంథని:** ప్రయాణికుల నుండి సలహాలు,సూచనల కోసం డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు చేపట్టనున్నట్లు మంథని ఆర్టీసీ డిపో మేనేజర్,శ్రావణ్ కుమార్ తెలిపారు.ప్రయాణికులు తమ సమస్యలు,సలహాలు, సూచనలు, ఇంకా ఏ ఇతర అంశాలైన కూడా తెలియ జేయవచ్చునని, డిఎం శ్రావణ్ కుమార్ తెలిపారు.ఆర్టీసీ ప్రయాణికులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవడం కోసం 7382825923 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలని డిఎం తెలిపారు.

# లిడ్కాప్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సీఎంకి వివేక్ వినతి..



**అక్షర వేదం/చెన్నూర్:** ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి లిడ్కాప్ కార్పొరేషన్ పునరుద్ధరించి, నేతకాని ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. మడిగ, నేతకాని సోదరుల అభ్యున్నతి కోసం ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలకు అనుగుణంగా ఈ విజ్ఞప్తి చేశారు.గత 10 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యలు మా మడిగ, నేతకాని సోదరుల ఆశల ప్రతిఫలంగా ఉన్నాయి. వీటిని పరిష్కరించడం చాలా అవసరం," అని ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు, అణగారిన వర్గాల సంక్షేమం కోసం తన సమర్థతను పునరుద్ఘాటించారు. ఈ ప్రతిపాదనకు స్థానిక నాయకులు మరియు సంఘాలనుంచి మద్దతు లభించింది, ఇది సమగ్ర అభివృద్ధి దిశగా ముందడుగు అని పలువురు అభిప్రాయపడ్డారు.

# ఆర్టీసీ సమస్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్‌కి ఎమ్మెల్యే కోరం వినతి

**అక్షర వేదం/హైదరాబాద్/డిసెంబర్ 19 :** తెలంగాణా రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ ని గురువారం రోజున హైదరాబాద్ లో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మర్యాద పూర్వకంగా కలిసి ఇల్లందు బస్ డిపోకు నూతన బస్సులను కేటాయించాలని, తద్వారా నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు అలాగే మారుమూల గ్రామాలకు సైతం రవాణా,కార్గో వంటి సర్వీసులను మరింత వేగవంతం చేసి,గిరిజనులకు సులభతర రవాణా వ్యవస్థను అందుబాటులోకి తేవాలని కోరారు. భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, బయ్యారం పిఎసిఎస్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, మహబూబాబాద్ కాంగ్రెస్ కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్, బయ్యారం మండలం కాంగ్రెస్ ముఖ్య నేత ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

